www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 9, మార్చి 2025 పేజీలు: 04

# ఎమ్మెల్యేపై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకం..



2వ పేజీలో..

• ఎమ్మెల్యేను అభాసుపాలు చేస్తే ఊరుకోం



## రావుల నిజాయితీపై
# సీఎం ప్రశంసలు

### రెండు దఫాలు పోటీకి దూరంగా ఉన్నా.. తగ్గని ఆదరణ


### సభా వేదికగా సీఎం వ్యాఖ్యలతో రావుల పనితీరుపై చర్చ

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-
జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

వనపర్తి మాజీ శాసనసభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి నిజాయితీపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 1952 ఎన్నికల నుండి ప్రస్తుత ఎన్నికల వరకు వనపర్తి ప్రాంతాన్ని సంస్థానాధీశులు, ఉద్యమకారులు, ప్రజా పక్షాన నిలబడ్డ వ్యక్తులు వ్యవస్థగా మారి వనపర్తి రాజకీయాలను ప్రభావితం చేశారు. ఇందులో స్వాతంత్ర సమరయోధుడు సురవరం ప్రతాపరెడ్డి, సంస్థానాధీశులు రాణి శంకరమ్మ, ప్రజా డాక్టర్ గా ముద్రపడిన డాక్టర్ బాలకృష్ణయ్య, జయ రాములు యాదవ్, అయ్యప్ప, రాణి కుముదినీ దేవి, చిన్నారెడ్డి, నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర రెడ్డిలు ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దఫాలుగా పోటీ చేసి గెలుపోటములు పొందారు. మిగతా 2లో..



# ఆరోపణలు బాధాకరం



- అజ్ఞాత వ్యక్తులు ఫిర్యాదు చేయడం సరైనది కాదు
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్‌రెడ్డి

పాలకుర్తి,
(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 8:

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలపై వాట్సాప్ గ్రూప్ లలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ కు ఫిర్యాదు చేసినట్లు అసత్యపు ఆరోపణలు చేయడం సరైనది కాదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేయడంలో ఎలాంటి పారదర్శకత లేదని ఫిర్యాదు మిగతా 2లో..

## సిబిఎమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# మహిళా దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

వివరాలు 02లో..



# రావుల నిజాయితీపై సీఎం ప్రశంసలు

(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పటివరకు సుమారు 14, 16 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే రావుల చంద్రశేఖర రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలు అందించారు. సౌమ్యుడిగా, మృదు స్వభావిగా, నెమ్మ దస్తుడిగా, సమయస్ఫూర్తి కలిగిన రాజకీయ నాయకుడిగా, వివాదాలకు దూరంగా ఉండే వ్యక్తిగా రావుల చంద్రశేఖర రెడ్డి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. రాజకీయ పార్టీలను చీట ఓకిమాటికి మార్చే సంస్కృతికి రావుల చంద్రశేఖర రెడ్డి వ్యతిరేకం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఎన్నో సందర్భాల్లో తెలుగుదేశం పార్టీ మారనని బాహటంగా శాశ్వత సభ్యునిగా ఉంటానని శపథం పూనారు. ఇందుకనుగుణంగా పార్టీ బలోపేతానికి ఆయన ఎన్నో చర్యలు చేపట్టినా పార్టీకి సారథ్యం వహించిన తెలుగు దేశం నేతలు క్షేత్రస్థాయి నుంచి పై స్థాయి వరకు రాజకీయ పునరేకికరణలో భాగంగా అధిక శాతం బిఆర్ఎస్ లో ఇతర రాజకీయ పార్టీల్లో చేరుతూ వచ్చారు. రాజకీయ పరిశీలకుడిగా, విశ్లేషకుడిగా పట్టున్న రావుల చంద్రశేఖర రెడ్డి టిడిపిలో ప్రజలకు న్యాయం చేయడం కుదరదని భావించి తెలంగాణ వికాసానికి టిఆర్ఎస్ యే లక్ష్యమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు రావుల బిఆర్ఎస్ లో చేరిన సంగతి తెలిసిందే.

**పార్టీ ఏదైనా తగ్గని గుర్తింపు!**

సాధారణంగా రాజకీయ పార్టీల్లో మంచి చెడు వ్యక్తులు యిరువురూ ఉంటారు. కిందిస్థాయి లీడర్ల నుంచి ఎమ్మెల్యే, మంత్రుల వరకు ప్రతిపక్షంలో మంచి నాయకులు ఉన్నా వారి గురించి మాట్లా డడం గాని, చర్చించడం గాని, ప్రస్తావిం చడం గాని ఇష్టపడరు. వనపర్తిలో క్యాబినెట్ హెూదాలో చిన్నారెడ్డి, ఎమ్మెల్యే హెూదాలో తూడి మేఘారెడ్డి, సాట్స్ చైర్మన్ హెూదాలో శివసేనారెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఓవైపు రాష్ట్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పై నిప్పులు చెరుగుతున్నా ఆ పార్టీ రాష్ట్ర తెలంగాణభవన్‌కు ఇన్చార్జిగా ఉన్న రావుల చంద్రశేఖర రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీపరుడని మార్చి 2న, వనపర్తి సభా వేదికగా ప్రశంసలు కురిపించారు. రాజకీయాల్లో వ్యక్తుల మధ్య వ్యక్తిగతంగా అభిమానాలు ఉన్నా రాజకీయంగా వేర్వేరు పార్టీల్లో ఉంటే విమర్శలు తప్ప పొగడ్తలు ఉండవు. అలాంటిది సీఎం స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న రావుల చంద్రశేఖర రెడ్డి నిబద్ధత, నిజాయితీ, ఆయన సమయస్ఫూర్తి టీడీపీలో రేవంత్ రెడ్డి గుర్తించినందుకే కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్ రెడ్డి పదే పదే నిజాయితీపరుడు అంటూ పేర్కొన్నాడు. వాస్తవానికి ఇప్పటివరకు వనపర్తిని ఎందరో పరిపాలించినా ప్రజల మదిలో, రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసే ముగ్గురు నలుగురి పేర్లలో రావుల చంద్రశేఖర రెడ్డి ఉంటారనేది అక్షర సత్యం.

# అసత్య ఆరోపణలు బాధాకరం

(మొదటిపేజీ తరువాయి..)

చేసిన వ్యక్తి పేరు గాని మండలం పేరు గాని చేర్చకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు దమ్ముంటే పేరుతో పాటు బహిర్గతంగా ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు.నియోజవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం వారి నైతికతకే వదిలి వేస్తున్నామని, లేని యెడల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ప్రతిపక్ష నాయకులను ఊర్లల్లో తిరగకుండా చేస్తారని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మే స్థితిలో లేరని ఇది తెలుసుకోవడం మంచిదన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సత్తా ఏమిటో చూపిస్తారని తెలిపారు.నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులు గాని, ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీళ్లు గానీ అంతా వారి కృషియేనని ప్రతిపక్ష పార్టీలు తమ పేరు కోసం సోషల్ మీడియా ద్వారా,మేమే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. పనిచేసేవారు బయటికి చెప్పుకోరని కేవలం అభివృద్ధి అంటే ఏంటో ప్రజలకు చేసి చూపిస్తారని, ప్రభుత్వము వచ్చి 14 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రెడ్డిలకు దక్కుతుందన్నారు. అమెరికాలో వారి సొంత వ్యాపారాలను,ఆర్థిక వ్యవస్థను వదిలేసి వారు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో వచ్చారే తప్ప భూములను కబ్జా చేయడానికి రాలేదని, ఇలాంటి తప్పుడు రాతలతో వరిగేది ఏమీ లేదని తెలుసుకోవడం మంచిదని హితవు పలికారు. కొన్ని చానళ్లు తమ రేటింగ్ కోసం లేనిపోని అబద్ధపు ప్రచారలు చేస్తూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఏదో జరుగుతుందని వార్తలు ప్రచురించుకోవడం సర్దుబాటు అయిందని మళ్లీ వాళ్లే వార్తలు రాయించుకోవడం ఎంతవరకు సమంజసమని,ఇది ప్రజలందరికీ తెలుసన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత ఖర్చులతో కృషి చేస్తుంటే అలాంటి వారిపై అసత్యపు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైంది కాదని, తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న నిజాన్ని ప్రజలకు తెలియజేయాలని రాజకీయంగా ఎదగలేని కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ నాయకత్వాన్ని కించపరచాలని చూస్తే ఊరుకునే పరిస్థితే లేదని మహిళల నాయకత్వాన్ని అణిచివేయాలని చేసే ఈ కుట్రలను ప్రతి ఒక్కరూ పూర్తిగా ఖండించాలని, నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారిపై విమర్శిస్తే సహించమని హెచ్చరించారు.




## సిబిఎమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవం




**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 8:** అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అచ్చంపేట యందు సిపిఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మరియు అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మహిళా సంక్షేమ దేహంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు.మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆర్థిక సౌలభ్యత కొరకు పరిపుష్టత చేయడానికి ప్రభుత్వము కృతనియంతో ప్రతి సంక్షేమ పథకం కూడా మహిళల లబ్ధి చేకూర్చే విధంగా ప్రవేశపెడుతుందన్నారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి ధ్యేయంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలమరుచుకోవాలని అన్నారు అదేవిధంగా ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా ప్రతి ఒక మహిళకు స్వయం సంఘాల సభ్యులకు కూడా ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం ఆదిశగా అన్ని రకాల సంక్షేమ పథకాలు కూడా మహిళలకు వర్తించే విధంగా ప్రవేశపెడుతుంది అని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మున్సిపాలిటీ కౌన్సిలర్లు అదేవిధంగా శిశు సంక్షేమ శాఖ అధికారులు మహిళా సంఘ సభ్యులు మహిళా అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ స్వయం సహకార సంఘ సభ్యులు సొసైటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకం

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 8:** పాలకుర్తి నియోజకవర్గాన్ని అంకిత భావంతో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే పై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకమని కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి, మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు విమర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు వైరల్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిన్న వయసులో శాసన సభ్యురాలిగా గెలుపొంది ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై అజ్ఞాత వ్యక్తుల ఫిర్యాదులను ఖండిస్తున్నామన్నారు. ఫిర్యాదు చేసిన వ్యక్తికి ధైర్యం ఉంటే బహి రంగంగా ఫిర్యాదు చేయాలి తప్ప దొంగ చాటు ఫిర్యాదులు దేనికి సంకేతమన్నారు. అజ్ఞాత ఫిర్యాదులతో ఎమ్మెల్యే ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని తెలిపారు. దీని వెనక పలు శక్తుల కుట్రలు దాగి ఉన్నాయని గ్రహించనంత అవివేకులు ఎవరూ లేరన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ క్యాడర్ లో అయోమయం సృష్టించేందుకు పలు శక్తులు చేస్తున్న పన్నాగాలు గమనిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఐదు శాతమైనా వ్యతిరేకత ఉన్నట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. నిరూపించకపోతే ఆ అజ్ఞాత వ్యక్తులకు ప్రజలే తగు సమయంలో బుద్ధి చెప్తారన్నారు.అధికారం కోల్పోయిన గులాబీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, తాము స్థానిక సంస్థల్లో గెలవబోతున్నామని భ్రమల్లో ఉన్నారన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పప్పులు ఉడకవన్నారు. ప్రతిపక్ష పార్టీ హుందాగా వ్యవహరించాలని, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టినా గులాబీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. అజ్ఞాత ఫిర్యాదులతో ప్రజల్లో అయోమయం సృష్టిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

# రాజ్యాలు సొంతగా ఏలేలా మహిళలు ఎదగాలి

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 8**

సమాజా నిర్మాణంలో మహిళ పాత్ర అపారమైనది. కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళలు రాజ్యాలు సొంతంగా ఏలేల మహిళలు ఎదగాలి డాక్టర్ వివేక్ అన్నారు.తొర్రూరు కేంద్రంలోని మున్సిపాలిటీ కేంద్రం లో శ్రీవాణి ఎడ్యుకేషన్ %ఉ% సోషల్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ డాక్టర్ నాగవాణి సిడబ్ల్యూసి చైర్ పర్సన్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు,కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు.. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో



ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి అని అన్నారు.. మహిళా తన కళ్ళ మీద తన నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో విమాత్మక శక్తిగా ఎదగాలి అని వారు అన్నారు...మహిళా దినోత్సవం సందర్భంగా బాలికా విద్యా ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు ప్రదానం చేసారు, క్రొత్తగా ఉపాధ్యాయ వృత్తి ని చేపట్టిన ఉపాధ్యాయిని లను ఈ సందర్భంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పినాకపాణి, వాణి, శైలజ, విమల, చైతన్య, సభిత తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**-జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని వనపర్తి జిల్లా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన న్యాయమూర్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏళు ్లగా పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. శనివారం లోక్ అదాలత్ ఏడు బెంచ్ ల ద్వారా మొత్తం 6,266 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కేసులు ఉన్నట్లు చెప్పారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ. రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే. కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. రవి కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వై. జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. శ్రీలత, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉమామహేశ్వర క్షేత్రంలో హుండీ లెక్కింపు

**- చైర్మన్ బిరం మాధవరెడ్డి**

**అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 8**

అచ్చంపేట మండలంలోని శ్రీశైల ఉత్తర ద్వారములు వెలసినటువంటి ఉమామహేశ్వర క్షేత్రంలో మార్చి 10 సోమవారం రోజున ఉండి లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బేరం మాధవరెడ్డి అదేవిధంగా కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది. గత ఏడాది నవంబర్ నుంచి మార్చి మూడవ తేదీ వరకు ఉన్న బహుమతులు నగదును ఉండే లెక్కింపు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉమామహేశ్వర క్షేత్రంలో పలు ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన శివుడి విగ్రహానికి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమము ఉంటుందని తెలియజేశారు.

# ఆలయాల పవిత్రతను కాపాడుదాం



**-శ్రీరంగాపూర్ రంగనాథ ఆలయంలో ఎస్పీ రావుల గిరిధర్ శ్రమదానం**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాల పవిత్రతను ప్రతి ఒక్కరు కాపాడాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. శనివారం శ్రీరంగాపూర్ రంగనాథ ఆలయాన్ని సందర్శించి నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో శ్రమదానం చేశారు. రానున్న రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్ర వాతావరణంలో భగవంతుడి దర్శన భాగ్యం కలిగే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆలయ నిర్వహకులకు సూచించారు. గుడి గోపురాలు, ప్రార్థనా స్థలాలు మన వారసత్వ సంపదలని చెప్పారు. 400 సంవత్సరాల చారిత్రిక నేపథ్యం కలిగిన రంగనాథ ఆలయాన్ని వనపర్తి సంస్థాన పాలకులు బహిరీ గోపాలరావు నిర్మించగా రాణి శంకరమ్మ మరింత అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రకృతి సిద్ధంగా ఎంతో ఆహ్లాదకర వాతావరణం పెద్ద జలాశయం అద్భుత శిల్ప సంపద కలిగిన ఆలయాన్ని పుణ్యక్షేత్రంగా పర్యాటక కేంద్రంగా భక్తులు దర్శించుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై రామకృష్ణ నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు రాజశేఖర కార్తి కళ్యాణ్ అంజి అరవింద్ ఆలయ సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి**

**కొడకండ్ల(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 08**



ప్రస్తుత ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో పట్టు సాధించి రాణిం చేందుకు కృషి చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మర బోయిన శివకుమార్ అన్నారు. మండలంలోని రేగుల గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి మహిళలను, మహిళా సంఘాలను మహిళలను, గ్రామ మహిళలను సత్కరించారు.. ఏ సమాజమైతే మహిళను ఉన్నతంగా చూస్తుందో ఆ సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు.ఆడపిల్లలకు చదువు ఆయుధమని, దానిని సరైన పద్ధతిలో వినియోగించుకొని ఉద్యోగాల్లో రాణిం చాలన్నారు. మహిళలకు అనేక చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు.మహిళలు ఎవరికీ తీసి పోరని,స్వశక్తితో ఎదిగేందుకు మహిళలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పేర్కొన్నారు. మహిళలపై దాడులు దురదృష్టకరమన్నారు. మహిళలు ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంపత్, దోపతి అనిల్, కృపాచారి,బాబు, మమత,శోభా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర అత్యంత అమూల్యం

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

సమాజంలో మహిళల పాత్ర అత్యంత అమూల్యమైనదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం వనపర్తి విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పురాణ చారిత్రక కాలాలలో మహిళలు తమ సంతానాన్ని రాజనీతిజ్ఞులుగా, మహాయోధులుగా తీర్చిదిద్దిన



విధానాన్ని వివరించారు.నేడు తల్లిదండ్రులు పిల్లల్ని గారాబం చేస్తూ చెడు అలవాట్లకు కారకులవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.పిల్లల్ని మంచి సంస్కారవంతులుగా తయారుచేయాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లులపైనే ఉందని ఎస్పీ పేర్కొన్నారు. అరవై మందికి పైగా మహిళలను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తిరుపతయ్య, యాదగిరి, బ్రహ్మచారి , బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ, గణేష్, నరసింహ, భాస్కర్,రవి, గిరిరాజాచారి, గోపి, మాజీ కౌన్సిలర్స్ అలివేలమ్మ, జ్యోతి కల్పన, సుకన్య, సువర్ణదేవి, సుజాత, శారద పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పది

### -అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు
### -మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవానికి ఆయనతోపాటు తన సతీమణి వాసంతి లు ముఖ్య అతిథులుగా హాజరై మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం పొందారు. అలాగే కేక్ కోసి భోజనాలు వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలని ఆ దిశగానే ప్రభుత్వాలు కూడా చర్యలు చేపట్టాలని



సూచించారు. వాసంతి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి సీఎం కేసీఆర్ మహిళలకు ఎంతో గౌరవం పెంచారని మహిళల పేరిట కళ్యాణ లక్ష్మి వడ్డీ లేని రుణాలు కేసీఆర్ కిట్టు ప్రసూతి దవాఖానలు ఏర్పాటుచేసి మహిళా అభ్యున్నతికి తోడ్పాటు అందించారని చెప్పారు. కార్యక్రమంలో పెబ్బేరు మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ గోపాల్పేట మాజీ ఎంపీపీ సంధ్య



తిరుపతయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు అలేఖ్య తిరుమల్, భారతీ ప్రేమ్ నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు వనం రాములు రాళ్ల కృష్ణయ్య కృష్ణా నాయక్ రఘుపతి రెడ్డి దిలీప్ రెడ్డి జగన్నాథం నాయుడు గంధం పరంజ్యోతి చిట్యాల రాము గులాం ఖాదర్ జోహేబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## వరి మాగానులు ఎండిపోయే పరిస్థితి

**ఎర్రుపాలెం**

మండలం రైతుల విజ్ఞప్తి జమలాపురం చెరువు కింద ఉన్నటువంటి అలువాగు ఎండిపోయినది రైతులు ఏం చెప్తున్నారంటే వరి మాగానులు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని పశువులకు నీరు దొరకడం లేదని అధికారులను కోరుతున్నారు కావున ఎమ్మార్వో గారు ఎండిఓ గారు ఇతర ప్రజాప్రతినిధులు జమలాపురం చెరువు నుండి నీటిని అలువాకుకు విడుదల చేసిన భూగర్భ జలాలు పెరుగుతాయని మా గానులు ఎండిపోకుండా ఉంటాయని పశువులకు నీళ్లు దొరుకుతాయని రైతుల తెలిపినారు కావున వెంటనే చర్యలు తీసుకొని పంట పొలాలకు పశువులకు నీరు అన్నంత గలరని రైతులు కోరుతున్నారు



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్ నాచారం డివిజన్ మహిళా సోదరీమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా కరాటే శ్రీరామ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రా ణించాలని, మహి ళలే ఈ సృష్టికి మూలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని ఆయన అన్నారు. మహిళలు కూడా పురుషులతో పోటీపడుతూ అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహిళలకు డాక్టరేట్ అవార్డు



### అందజేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పురం రజిని కృపాకర్

**ఫోకస్ న్యూస్( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) మార్చి 8**

సదాశివపేట పట్టణంలో ఇల్లాలే ఇంటికి వైద్యురాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలుహా శ్రీమతిపురం రజిని కృపాకర్ అన్నారు.హా శనివారం నాడు మహిళా దినోత్సవం పురస్కరించుకొనిహా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు మహిళా దినోత్సవ కేక ను కట్ చేసుకునిహామిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాలలో పనిచేస్తున్నారని. మహిళలు భయపడకుండా ధైర్యంగా జీవించాలన్నారు. మహిళలు మీరు సహనానికి మారుపేరుగా. ప్రేమను పంచడంలోనూ. తప్పు చేసినవారిని వంచించడంలోనూ. పరిస్థితులను ఎదిరించడంలో.హాసరిదిద్దడంలోనూ. విజయం ద్వారా.హాఅందరిప్రశ్నలకు దీటుగా సమాధానం చెప్పడంలోనూ మీకు మీరే సాటి అని. మహిళలందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ పాల్గొన్న మహిళలందరికీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్ డాక్టరేట్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యహాసంగంమహిళలు. సుజాత. లక్ష్మి. విజయ. నర్సమ్మ. లావణ్య. శ్రీదేవి. రుక్మిణి మంజు, వసంత శాంత మధుమతి రాజేశ్వరి వీణ నిర్మలు. హైమావతి పాల్గొన్నారు.

## స్థానిక పద్మనాభ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) మార్చి 8**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పద్మనాభ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని డిగ్రీ కళాశాలలో మహిళ ఉపన్యాసకులను సిబ్బందిని ఘనంగా సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి నాగరాజు, ఉపన్యాసకులు సౌజన్య, మౌనిక, సతీష్ కుమార్, ప్రవీణ్ కుమార్, అరవింద్, నర్సింలు, మహేష్, సంగమేశ్వర్ రెడ్డి, కోట రవీందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం గావించినారు.

## మహిళలే ఈ సృష్టికి మూలం

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



అంతర్జాతీయ మహి ళా దినోత్సవం పురస్కరించుకొని నాచా రం డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు లావణ్య ఉదయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ బిజెపి మహిళ కన్వీనర్ అంపాల అనిత రెడ్డి అధ్యక్షతన మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ నాయకులు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు ప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు నవీన్ కుమార్, యోగేశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, రమేష్ ప్రతాప్ రెడ్డి, బాలు, బాలరాజు, చారి, నవీన్, వరలక్ష్మి, జ్యోతి, కల్పన, నిత్య, సువర్ణ, రోహిణి, స్వర్ణ, చందన, స్వప్న, రాణి, ఉమా, పుష్పలత, అనూష, నిక్షిత, స్రవంతి, జయ, మమత, తదితరులు పాల్గొన్నారు.

## జిఎన్ఆర్ ఆదిత్య విద్యాసంస్థలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 8**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి జేఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఏ సందర్భంగా ఏఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్రేషన్ లో పనిచేస్తున్నటువంటి మహిళా టీచర్లకు జిఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత వై హాలరాజు యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళల శక్తి ఎలకట్టలేనిదని అదేవిధంగా మా యొక్క ఇన్స్టిట్యూట్లో అత్యధికంగా మహిళ టీచర్లుగా పనిచేయడం వారు అందించే విద్యాబోధనతో మా పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యా ర్థులకు అనేక పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు సాధిస్తున్నారని తెలియజేశారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని జాతి మనుగడకు ఎంతో గాను తోడుపడుతున్నాడం తోపాటు అనేక రంగాల్లో ముందుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సన్నామోరా మనీ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది.